

వివరాలు మెయిన్‌లో

**పార్టీ బలోపేతానికి కృషి చేయాలి**


ప్రజాపక్షం

జిల్లా అనుబంధం

నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

మంగళవారం | 25 మార్చి, 2025 | పేజీలు : 06


# నల్లగొండ జిల్లా రైతు సంఘం నూతన కమిటీ ఎన్నిక







**ప్రజాపక్షం/చింతపల్లి:** మండల కేంద్రంలోని సాయి సుమంగళి గార్డెన్‌లో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం (ఏఐకేఎస్) నల్లగొండ జిల్లా 15వ మహాసభలు ఉత్సాహపూరిత వాతారణంలో ఘనంగా జరిగాయి. ఈ మహాసభలకు తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి పశ్యపద్మ, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నరసింహారెడ్డి, మునుగోడు మాజీ ఎమ్మెల్యే, రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉజ్జిని యాదగిరిరావులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ మహాసభలో 11 మందిని కార్యవర్గ సభ్యులుగా, 25 మందిని కౌన్సిల్ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం నల్లగొండ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బంటు వెంకటేశ్వర్లు, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడిగా ఎండి మైనొద్దీన్, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా గురిజ రామచంద్రయ్య, ఉపాధ్యక్షులుగా బండమీది వెంకన్న, బుర్ర శేఖర్, సహాయ కార్యదర్శులుగా పల్లా రంగారెడ్డి, బిల్ల వెంకన్నలను మహాసభ నూతనంగా ఏకగ్రీవంగా ఎన్నుకుంది. అదేవిధంగా చింతపల్లి మండలానికి చెందిన ఉజ్జిని అంజల్‌రావును జిల్లా కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైనా కమిటీ సభ్యులు మాట్లాడుతూ తమ ఎన్నకకు సహకరించిన రైతు సంఘం రాష్ట్ర, జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. పశ్యపద్మ నూతనంగా ఎన్నికైనా అధ్యక్ష, కార్యదర్శులకు, కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలుపుతూ, రైతాంగ సమస్యల పట్ల అలుపెరగని పోరాటాలు నిర్వహించాలని ఆమె దిశ నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేయాలని, రైతు భరోసా, రుణమాఫీ పూర్తి స్థాయిలో అమలు చేయాలని, కౌలు రైతులను గుర్తించి రుణ అర్హత కార్డులను ఇవ్వాలని, తదితర డిమాండ్లను సాధించుకోవడం కోసం తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ( ఏఐకేఎస్) ఆధ్వర్యంలో పోరాటాలు ఉధృతం చేస్తామని వారు తెలిపారు.

# ‘ఉపాధి’ నిర్వీర్యానికి కేంద్ర ప్రభుత్వం కుట్ర



**ప్రజాపక్షం/చండూరు:** దేశంలో గ్రామీణ ప్రాంత పేద ప్రజలకు జీవనోపాధి కల్పిస్తున్న మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కుట్రపన్నుతుందని వ్యవసాయ కార్మిక సంఘం మునుగోడు నియోజకవర్గం అధ్యక్షప్రధానకార్యదర్శులు ఎండి జానీమియా సిహెచ్ ఊషయ్యలు అన్నారు. సోమవారం వారు చండూరు మండలం కొండాపురం గ్రామంలో ఉపాధిహామీ కూలీలు చేస్తున్న జాతీయ ఉపాధిహామీ పథకం పనులను పరిశీలించారు. కూలీలు చేపడుతున్న పనులు , వారికి ఉన్న సమస్యలు ,పనులు చేపడుతున్న సమంయంలో కూలీలకు కావలసిన కనీస అవసరాలను కల్పిస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అసలే వేసవికాలం ఎండ వేడిమి సమయంలో కూడా కనీస అవసరాలైన కూలీలకు నీడ , మంచినీరు, మెడికల్ కిట్టు కూడా అందుబాటులో లేవని అన్నారు. పార, గడ్డపార వంటి పనిముట్లు ఇవ్వడం లేదని అన్నారు. తెల్లరేషన్ కార్డు ఉండి ఉపాధి హామీ పథకానికి దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి ఉపాధిహామీ పని కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రతి సంవత్సరం ప్రతి కూలీకి 200 రోజులు పని దినాలు కల్పించాలని, రోజు వారి వేతనం 700 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. నిరుపేద వ్యవసాయ కూలీలకు ఇండ్ల స్థలాలు ఇచ్చి ప్రభుత్వమే ఇంటి నిర్మాణం చేసి ఇవ్వాలని అన్నారు. గృహాలక్ష్మి పథకంలో అప్లై చేసుకున్న వారందరికి ఇండ్లు ఇవ్వాలని, రేషన్‌కార్డుకు దరఖాస్తు చేసుకున్న ప్రతి వ్యవసాయ కూలీకి కొత్తరేషన్‌వార్డు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి ఇరిగి సంజీవ , గడ్డం మల్లయ్య, గడ్డం లింగయ్య, ఇరిగి నర్సింహ్మా, కొమ్ము రాములు , అరుణ, పార్వతమ్మ ,రామలింగయ్య ,ఎల్లయ్య, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి కేసులో నిందితులకు శిక్ష పడేలా కృషి చేయాలి : ఎస్‌పి

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** కోర్టు కేసులలో శిక్షల శాతాన్ని పెంచడం, తప్పు చేసిన నిందితులకు శిక్ష పడే విధంగా చేసినప్పుడే నేరాలు తగ్గుముఖం పడతాయనీ ఇందుకు గాను ప్రతి కేసులో నిందితులకు శిక్ష పడే విధంగా కృషి చేయాలని జిల్లా ఎస్‌పి శరత్ చంద్ర పవార్ అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్‌లకు, కోర్ట్ డ్యూటీ ఆఫీసర్ లకి ఏర్పాటు చేసిన అభినందన సభ సమావేశంలో జిల్లా ఎస్‌పి పాల్గొని మాట్లాడుతూ ప్రతి కేసుల్లో నిందితులకు దోషులుగా నిరూపించి శిక్షలు పడేలా పని చేయాలని అన్నారు. కోర్టు అధికారులు, ప్రాసిక్యూటర్ల సమన్వయంతో న్యాయ సలహాలు ఆడిగి పని చేయలని అన్నారు. కేసు తుది దశలో సాక్షులను, నిందితులను, బాధితులను సమయానికి కోర్టులో హాజరు పరిచేలా చూసుకోవాలని అన్నారు. నేరస్తులకు శిక్షలు పడేలా పని చేయడంలో సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారితో పాటు కోర్టు డ్యూటీ సిబ్బందికి చాలా బాధ్యత ఉంటుందని చెప్పారు. కోర్టు కేసుల్లో నిందితులకు శిక్షలు పడినప్పుడే నేరాల నియంత్రణ సాధ్యమవుతుందని, తద్వారా ప్రజలకు పోలీస్ శాఖపై మరింత గౌరవం, నమ్మకం పెరుగుతుందని అన్నారు.గడిసిన సంవత్సర కాలంలో జిల్లా వ్యాప్తంగా వివిధ కేసులలో ఒక్కరికీ ఉరిశిక్ష పడగా17 మందికి జీవిత ఖైదు విధించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ డిఎస్‌పి శివరాం రెడ్డి,మిర్యాలగూడ డిఎస్‌పి రాజశేఖర రాజు, పబ్లిక్ ప్రాసిక్యూటర్ లు శ్రీవాణి, అఖిల, వెంకటేశ్వర్లు, జవహర్ లాల్, రంజిత్ కుమార్, డిసిఆర్‌బి సిఐ శ్రీను నాయక్ పాల్గొన్నారు.

## మహిళా రైతులకు సబ్సిడీ ద్వారా వ్యవసాయ యంత్రాలు అందజేత

**ప్రజాపక్షం/గుండాల :** వ్యవసాయ యాంత్రీయకరణలో భాగంగా ఆర్థిక సంవత్సరం 2024/2025కు మహిళా రైతులకు వ్యవసాయ యాంత్రీకరణపై ఉప మిషన్ (ఎస్ఎంఏఎం)పథకం ద్వారా 50 శాతం రాయితీపై వ్యవసాయ పనిముట్లకు బడ్జెట్ కేటాయించడం జరిగిందని మండల పరిధిలో 15 యూనిట్లు రాయితీపై అందించనున్నట్లు మండల వ్యవసాయ అధికారి తెలిపారు. రాయితీపై అందుబాటులో ఉన్న వ్యవసాయ యంత్రాలు బ్యాటరీ స్ప్రేయర్లు 5, పవర్ స్ప్రేయర్లు5, రోబో వీటర్లు2, ట్రాక్టర్ సంబందిత పనిముట్లు3 ఉన్నాయని రాయితీని పొందేందుకు మహిళా రైతులు మాత్రమే అర్హులుఅని దరఖాస్తు చేసుకోవడానికి కావాల్సిన పత్రాలు వ్యవసాయ యాంత్రీకరణ దరఖాస్తు ఫారం, భూమి పాస్‌బుక్, ఆధార్‌కార్డు, పాస్‌పోర్టు సైజ్ ఫోటో, ట్రాక్టర్ ఆర్‌సి(ట్రాక్టర్ పనిముట్లకు మాత్రమే), దరఖాస్తుకు చివరి తేది 27/03/2025 అని తెలిపారు. దరఖాస్తు చేసుకోవాల్సిన మహిళా రైతులు మండల వ్యవసాయ కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించాలని తెలిపారు.

## ప్రజావాణికి 6 ఫిర్యాదులు

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** సబ్ కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో ఆరు ఫిర్యాదులు వచ్చాయని సబ్ కలెక్టర్ పరిపాలన అధికారి శ్రీనివాస్‌శర్మ తెలిపారు. వచ్చిన ఫిర్యాదులను ఆయా శాకలకు పంపించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ హరిబాబు, డీఎల్పీవో రాఘవరావు, ఎంపీడీవో శేషగిరిశర్మ, సీడీపీవో మమత ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.



## వెంకటేశ్వరరావు మృతి సమాజానికి తీరనిలోటు

**ప్రజాపక్షం/కోదాడ:** కోదాడ పబ్లిక్ క్లబ్ శాశ్వత సభ్యుడు, లారీ అసోసియేషన్ మాజీ ఉపాధ్యక్షులు ముంద్రా వెంకటేశ్వరరావు మృతి చాల బాధాకరమని టిపిసిసి డెలిగెట్ చింతకుంట్ల లక్ష్మి నారాయణరెడ్డి అన్నారు. సోమవారం కోదాడ పట్టణంలోని నయానగర్‌లో అనారోగ్యంతో మృతి చెందిన ముంద్రా వెంకటేశ్వరరావు మృతదేహనికి పబ్లిక్‌క్లబ్, లారీ అసోసియేషన్ నాయకులతో కలిసి పూలమాలలువేసి నివాళులర్పించి ఆయన సేవలను స్మరించుకున్నారు. అనంతరం కుటుంబ సభ్యులను పరమార్శించి ప్రగాడ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు పట్టాబిరెడ్డి, బొల్లు రాంబాబు, ఎలగందుల నర్సయ్య, ఆవుల రామారావు, రామినేని శ్రీనివాసరావు, వేనేపల్లి సత్యనారాయణ, మేకల వెంకట్రావ్, నర్సయ్య, చింతలపాటి చంద్రశేఖర్, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలను పరిష్కరించాలి




**ప్రజాపక్షం/చండూరుః** మండలంలోని గ్రామాలలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని సిపిఎం మండల కార్యదర్శి జేరిపోతుల ధనుంజయ్యగౌడ్ అన్నారు. సోమవారం ఆయన మండలంలోని నెర్మట గ్రామంలో ఉన్న పలు సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేకాధికారుల పాలనలో గ్రామాలలో కనీస అవసరాలను కూడా తీర్చడం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈరటి వెంకటయ్య, బల్లెం స్వామి, బల్లెం వెంకన్న, ఈరగట్ల నర్సింహ్మా, బొమ్మరగోని యాదయ్య, దీసరి రాములు , నర్సింహ్మా, శంకర్ ,నాగరాజు, సతీష్ ,నవీన్, నగేష్,సైదులు ,రవి, స్వామి పాల్గొన్నారు.

## సర్వసభ్య సమావేశం

**ప్రజాపక్షం/వేములపల్లి** : మండల కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ కార్యాలయంలో సోమవారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో చైర్మన్ జడ రాములు యాదవ్ మాట్లాడుతూ వివిధ ఎరువుల క్రయవిక్రయాల లావాదేవీలను వివరించారు. అదేవిధంగా సహకార సంఘం ఎప్టీవో సంఘంగా గుర్తించబడిందని దీని ద్వారా స్థానిక సంఘంలో సుమారు 1500 మంది రైతులు 1000 చొప్పున సభ్యత్వం తీసుకున్నట్లైతే సంఘం అభివృద్ధి చెందడమే కాకుండా కేంద్ర ప్రభుత్వం నుండి రైతుల అభివృద్ధి కొరకు మూడు కోట్ల వరకు రుణం పొందవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య కార్యనిర్వహణ అధికారి బోయినపల్లి రవీందర్ రావు, ఉపాధ్యక్షురాలు వల్లపు దాసు పద్మ, డైరెక్టర్లు మాలి శంకర్ రెడ్డి,నారాయణ శ్రీలత, చిర్ర సాంబయ్య, బట్టు మాధవరెడ్డి, బానావత్ బాలునాయక్, మల్లికంటి పాపయ్య రైతులు పాల్గొన్నారు.



## ఎంఎల్‌సి నెల్లికంటి సత్యంకు ఆత్మీయ సన్మానం



**ప్రజాపక్షం/చివ్వెంల:** ఎంఎల్‌ఎ కోటాలో ఎంఎల్‌సిగా ఎన్నికైన సిపిఐ నల్లగొండ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యంకు యాదవ సంఘం ఆధ్వర్యంలో సోమవారం శ్రీ లింగమంతులస్వామి(పెద్దగట్టు) వద్ద ఆత్మీయ సన్మానం చేశారు. ఈ సందర్భంగా నెల్లికంటి సత్యం మాట్లాడుతూ ప్రజా సమస్యలపై పెద్దల సభలో తన గళాన్ని వినిపిస్తానని అన్నారు. యాదవ కులంలో పుట్టినందుకు వారి సంక్షేమానికి పాటుపడుతానన్నారు. అనంతరం శ్రీ లింగమంతులస్వామి దేవస్థానం చైర్మన్ పోలేబోయిన నర్సయ్య యాదవ్, శ్రీ కృష్ణ సేవా ట్రస్టు చైర్మన్ డాక్టర్ రాంమూర్తి యాదవ్‌లు మాట్లాడుతూ బలహీన వర్గానికి చెందిన నెల్లికంటి సత్యం ఎంఎల్‌సిగా ఎన్నిక కావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. తమ కులానికి చెందిన సత్యంను పెద్దల సభలో స్థానం కల్పించిన సిపిఐ రాష్ట్ర కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యాదవ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు మట్టిపల్లి రాము యాదవ్, అఖిల భారత యాదవ మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి తూము వెంకన్న, విద్యావంతుల వేదిక అధ్యక్షులు జటంగి వీరస్వామి యాదవ్, బిఆర్ఎస్ నాయకులు బడుగుల శ్రీనివాస్ యాదవ్, యాదవ విద్యావంతుల వేదిక రాష్ట్ర కార్యదర్శి కంబాలపల్లి శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు.

## క్షయ రహిత సమాజమే ధ్యేయంగా కృషి



**ప్రజాపక్షం/మునగాల:** క్షయ రహిత సమాజమే ధ్యేయంగా ఆరోగ్య సిబ్బంది కృషి చేయాలని రేపాల వైద్యాధికారి డాక్టర్ వినయ్‌కుమార్ అన్నారు. సోమవారం రేపాల గ్రామంలో క్షయవ్యాధి నిర్మూలన దినోత్సవం సందర్భంగా గ్రామంలో ర్యాలీనిర్వహించి అనంతరం ప్రతిజ్ఞ చేయించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ టిబి వ్యాధి తుంపర్లు, గాలి ద్వారా ఒకరి నుండి మరొకరికి వ్యాప్తి చెందే వ్యాధి అని, వ్యాధి లక్షణాలు సకాలంలో గుర్తించి పరీక్షలు నిర్వహిస్తే వ్యాధి నిర్ధారైన తర్వాత ప్రభుత్వాసుపత్రిలో మందులు వాడితో పూర్తిగా తగ్గిపోతుందని అన్నారు. వ్యాధి లక్షణాలు వారం పాటు ఎడతెరపి లేకుండా తెమడతో దగ్గు, సాయంత్రం వేళ జ్వరం, ఆకలి మందగించడం, బరువు కోల్పోవడం, చాతిలో మంట అనిపిస్తే వెంటనే ల్యాబ్‌లో టెస్టులు చేయించి మందులు వాడితే తగ్గిపోతుందని అన్నారు. వ్యాధి బారిన పడిన వారు మంచి పౌష్టికహారం తీసుకోవాలని, మందులు సక్రమంగా వాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణాధికారి భాస్కర్‌రాజు, సూపర్‌వైజర్ జయమ్మ, నర్సింగ్ ఆఫీసర్ సునిత, ల్యాబ్ టెక్నిషియన్ ఫణింద్ర, ఎఎన్ఎంలు పద్మ, నర్సమ్మ, ఆశాలు సుధా, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## ఆస్తి పన్ను, అద్దె బకాయిలు వసూలు చేయాలి




**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** పట్టణంలోని ఎన్‌టీఆర్ పురపాలక దుకాణ సముదాయాల ఆస్తి పన్ను, అద్దె బకాయిలను వసూలు చేయాలని, మొదటి అంతస్తు దుకాణాలను వేలం వేసి నిరుద్యోగులకు అప్పగించాలని ఎంసీపీఐయూ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వస్కుల మట్టయ్య డిమాండ్ చేశారు. సోమవారం ఆయన సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట మాట్లాడుతూ ప్రైవేట్ నివాసాల ఆస్తి పన్నుల విషయంలో పురపాలక అధికారులు శ్రద్ధ చూపిస్తున్నారని, పురపాలకకు చెందిన దుకాణాల ఆస్తి పన్ను కోట్లలో బకాయిలు ఉందని, వీటిని వసూలు చేయకపోవడం సరికాదన్నారు. పదేండ్ల క్రితం నిర్మాణం పూర్తయిన దుకాణ సముదాయం మొదటి అంతస్తు 99 దుకాణాలను అద్దెకివ్వకుండా నిర్లక్ష్యం చేయడంతో కోట్లలో పురపాలక ఆదాయం నష్టపోతుందన్నారు. ప్రస్తుత కలెక్టర్ స్థాయి అధికారులు ఇన్‌చార్జిగా ఉన్నందున వెంటనే నిర్ణయం తీసుకోని మొదటి అంతస్తు దుకాణాలను అద్దెలకు ఇవ్వాలన్నారు. పురపాలక దుకాణం పాత దుకాణాలను వేలం నిర్వహించి ఆదాయం సమకూర్చుకోవాలని అన్నారు. ఆయన వెంట పోతుగంటి కాశీ, శ్రీనివాస్, రాజేష్ తదితరులు ఉన్నారు.

## డ్రగ్స్, బెట్టింగ్‌లకు యువత దూరంగా ఉండాలి



**ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం) :** డ్రగ్స్, బెట్టింగులకు యువత దూరంగా ఉండాలని సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉప్పల ముత్యాలు కోరారు. సోమవారం ఏఐవైఎఫ్ మండల సమితి ఆధ్వర్యంలో భగత్ సింగ్ 94వ వర్ధంతి కార్యక్రమం సంధర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు నివాళులర్పించి మాట్లాడుతూ భగత్ సింగ్ చిన్న వయసులోనే స్వాతంత్ర్య ఉద్యమానికి ఆకర్షితులై స్వాతంత్ర్య పోరాటంలో యువకులను ఏకం చేసి ఉద్యమాన్ని ఉధృతం చేసిన గొప్ప నాయకుడని, వారు తుపాకులను సైతం లెక్కచేయకుండా స్వాతంత్ర్యం కోసం ఉరికొయ్యలను లెక్కచేయలేదని, దేశభక్తులు భగత్ సింగ్ రాజ్ గురు,సుఖ్ దేవ్ లు అని అన్నారు. వారి యొక్క స్ఫూర్తితో నేటి యువత డ్రగ్స్,బెట్టింగ్లకు పాల్పడకుండా ఉండాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్‌ల వర్ధంతిని అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎప్ మండల కార్యదర్శి మహ్మద్ నయీమ్, ఉపాధ్యక్షులు బాషబోయిన నరేందర్, సీపీఐ మండల కార్యదర్శి మారుపాక వెంకటేష్, మహిళా సంఘం జిల్లా గౌరవ అధ్యక్షురాలు గుర్రం రాజమణి, ఏఐవైఎఫ్ మండల కౌన్సిల్ సభ్యులు మరుపాక లోకేష్, పంజాల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపిడిఒ కార్యాలయానికి మున్సిపల్ నోటీసు



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయానికి మున్సిపల్ అధికారులు నోటీసులు జారీ చేశారు. మున్సిపల్ ఆస్తి పన్నుల బకాయిల వసూళ్లలో భాగంగా ఎక్కువ బకాయిలు, చాలాకాలంగా ఉన్న వారికి రెడ్ నోటీసులు జారీ చేస్తున్నారు. ఇటీవల మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్, మున్సిపల్ కమీషనర్ యూసుఫ్‌తో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆస్తి పన్ను వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించాలని సిబ్బందిని, అధికారులను ఆదేశించారు. అందులో భాగంగా మొండి బకాయిదారుల జాబితాను తయారు చేసిన అధికారులు నోటీసులు జారీ చేస్తున్నారు. కాగా ఎంపీడీవో, పంచాయతీ సమితి పెండింగ్ ట్యాక్స్ రూ.83,06,049 పెండింగ్‌లో ఉంది. దీంతో మున్సిపల్ అధికారులు పెండింగ్ బకాయిలు చెల్లించాలని నోటీసులు జారీ చేశారు.

## ఎమ్మెల్సీని సన్మానించిన సబ్ కలెక్టర్



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** ఇటీవల నూతనంగా ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీగా ఎన్నికైన కెతావత్ శంకర్‌నాయక్ సోమవారం మిర్యాలగూడ సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్‌ను కలిశారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్ ఎమ్మెల్సీ శంకర్‌నాయక్‌ను స్వాగతం పలికి పుష్పగుచ్ఛం, సంత్ సేవాలాల్ పటం అందించి శాలువాలతో ఘనంగా సన్మానించారు. వారితోపాటు డీఏవో శ్రీనివాస్‌శర్మ, తహసీల్దార్ హరిబాబు, జవహర్‌లాల్, పుష్పలత, సురేష్, ఎంపీడీవో శేషగిరిశర్మ, ఏవో సైదానాయక్, ఆర్ఐ రామకృష్ణ, సత్యనారాయణ, ఎంఈవోలు బాలాజీనాయక్, బాలునాయక్, కాంగ్రెస్ నాయకులు ముదిరెడ్డి నర్సిరెడ్డి, గాజుల శ్రీనివాస్, జమాల్ తదితరులు పాల్గొన్నారు.

## పన్నులు కట్టడంతో మున్సిపాలిటీ అభివృద్ధి



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** మిర్యాలగూడ మున్సిపాలిటి పరిధిలోని అన్ని వార్డుల్లో మున్సిపల్ కమిషనర్ యూసుఫ్ నేతృత్వంలో మున్సిపల్ ఉద్యోగులు, సిబ్బంది ఇంటి పన్నులు వసూలు చేసే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా బీసీ జేఏసీ నేత, సామాజికవేత్త మారం శ్రీనివాస్ తన ఇంటి పన్ను చెల్లించి ప్రజలు కూడా చెల్లించాలని కోరారు. ప్రతి పౌరుడు తనవంతు బాధ్యతగా పెండింగ్‌లో ఉన్న ఆస్తి బకాయిలను చెల్లించినట్లయితే మున్సిపాలిటీ అభివృద్ధి చెందుతుందని, ప్రతి ఒక్కరు పట్టణాభివృద్ధికి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో వార్డు ఆఫీసర్ శ్రావణి, ఆర్ఐ మజీద్‌ఖాన్, సెక్షన్ వర్కర్ నాగయ్య, బిల్ కలెక్టర్ ఎల్లయ్య పాల్గొన్నారు.

## 29న మాలల ఆత్మగౌరవ సభ



**ప్రజాపక్షం/కోదాడ:** ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా ఈనెల 29న సూర్యాపేట జిల్లాలో జరిగే మాలల ఆత్మగౌరవ సభను విజయవంతం చేయాలని మాల మహానాడు సూర్యాపేట జిల్లా అధ్యక్షురాలు పిట్టల భాగ్యమ్మ పిలుపునిచ్చారు. సోమవారం కోదాడ పట్టణంలోని ఆత్మగౌరవ సభకు సంబంధించిన కరపత్రాన్ని మాల మహానాడు నాయకులతో కలిసి ఆవిష్కరించారు. మాల మహానాడు నా యకులు గుజ్జు ఆంజనేయులు, కొమ్ము రమేష్, కందుల శ్రీకాంత్, అరుణ, ఇంద్రజ, వీరబాబు, నాగరాజు, సాయి, లవకుమార్ పాల్గొన్నారు.



## బత్తిని రాజమ్మ దశదినకర్మ

**ప్రజాపక్షం/భువనగిరి రూరల్** :భువనగిరి మండలంలోని నామాత్ పల్లి గ్రామంలో భువనగిరి మహిళా పోలీస్ స్టేషన్ ఏఎస్ఐ బత్తిని రాములు గౌడ్ తల్లి బత్తిని రాజమ్మ ఇటీవల మరణించింది. సోమవారం నమాత్ పల్లి గ్రామంలో దశదినకర్మ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య, సిపిఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు హాజరై ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి పట్టణ మహిళా పోలీస్ స్టేషన్ సిఐ అర్జునయ్య, మహిళా పోలీస్ స్టేషన్ సిబ్బంది, మాజీ ఎంపీపీ అతికం లక్ష్మీనారాయణ గౌడ్, కోల వెంకటేష్ గౌడ్, బత్తిని మల్లేశం, బత్తిని బాలనరసింహ, బత్తిని శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులైన చిన్నారులు



**ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం)** :మండలంలోని పల్లెర్ల గ్రామంలోని అంగన్వాడి సెంటర్ 3లో స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. చిన్నారులు ఒక్కరోజు ఉపాధ్యాయుల వేషధారణలో అలరింపజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ మేడి మాధవి, అంగన్వాడీ హెల్పర్ ఎల్లమ్మ పిల్లల తల్లిదండ్రులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎస్‌సి కార్పొరేషన్ చైర్మన్‌కు శుభాకాంక్షలు




**ప్రజాపక్షం/తుర్కపల్లి:** తెలంగాణ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగరి ప్రీతం జన్మదిన సందర్భంగా హైదరాబాద్‌లోని తన నివాసంలో ఎస్సీ సెల్ తుర్కపల్లి మండల ప్రెసిడెంట్ సొన్నాయిల రఘు మర్యాద పూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట ఎస్సిసెల్ మండల ఉపాధ్యక్షులు జేరిపోతుల చంద్రన్న తదితరులు ఉన్నారు.

## 50శాతం రాయితీపై మహిళా రైతులకు వ్యవసాయ పనిముట్లు

**ప్రజాపక్షం/నార్కట్‌పల్లి** : వ్యవసాయ యాంత్రీకరణలో భాగంగా మహిళా రైతులకు ఎస్ఎమ్ఎఎమ్ పథకం ద్వారా 50 శాతం రాయితీ పై వ్యవసాయ పనిముట్లు అందించనున్నట్లు మండల వ్యవసాయ అధికారి గౌతమ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసక్తి గల మహిళ రైతులు ధరఖాస్తు ఫారం , పట్టాదారు పాస్ బుక్ జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్,ట్రాక్టర్ ఆర్.సీ జిరాక్స్ (ట్రాక్టర్ సంబందిత పనిముట్లకు మాత్రమే), పాస్ పోర్టు సైజ్ ఫోటో తో మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో సంప్రదించగలరని ఆయన కోరారు.

# షరతులు లేకుండా రుణమాఫీ చేయాలి

**ప్రజాపక్షం/అడ్డగూడూరు** : తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం అడ్డగూడూరు మండలం మూడవ మహాసభ పట్టేటి యాదగిరి అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభకు ముఖ్య అతిథులుగా జిల్లా రైతు సంఘం సహాయ కార్యదర్శులు జక్కా దయాకర్ రెడ్డి, ఉప్పుల కొమరయ్య హాజరై సంయుక్తంగా మాట్లాడుతూ రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఎన్నికల ముందు చేసిన వాగ్దానాలన్నిటిని రైతు భరోసా రైతు రుణమాఫీ వెంటనే విడుదల చేయాలని అన్ని రకాల వడ్లకు బోనస్ ఇవ్వాలని పెండింగ్ ప్రాజెక్టులకు కావలసిన నిధులు వెంటనే విడుదల చేసి టెండర్లు పిలిచి కాలువలు మరమ్మతులు చేసి వ్యవసాయ రంగానికి సాగునీరు గ్రామాలలో తాగునీరు వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. పాల రైతులకు ప్రతి 15 రోజులకు ఒకసారి బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు. రైతులకు కావలసిన వ్యవసాయ పరికరాలు సబ్సిడీ రేటు పై ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ మహాసభలో సిపిఐ జిల్లా సహకార దర్శి యానాల దామోదర్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు చేడే చంద్రయ్య ,మండల పార్టీ కార్యదర్శి రేకల శ్రీనివాస్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి



ఉప్పుల శాంతి కుమార్, ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి బెల్లి శ్రీకాంత్, చెడిపల్లి రవీందర్, బోనుగ సుదర్శన్ రెడ్డి, సోలిపురం నాగిరెడ్డి, బొంగు లింగయ్య, జక్కుల దుర్గయ్య, ఎల్లంల నరేష్, పట్టేటి యాదగిరి, తిరుపతి లక్ష్మీనారాయణ, గుడిలి యాదయ్య, ముక్కాముల మహేష్, గొలుసుల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు. తదనంతరం ఏకగ్రీవంగా నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా బోనుగా సుదర్శన్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా సోలిపురం నాగిరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా చెడిపల్లి రవీందర్, సహాయ కార్యదర్శిగా బొంగు లింగయ్య, కోశాధికారిగా జక్కుల దుర్గయ్య, మరో 9 మందితో కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

# బునాది గాని కాలువ పనులు ప్రారంభించాలి




**ప్రజాపక్షం/వలిగొండ** : బునాది గాని కాల్వపనులను వెంటనే ప్రారంభించి కాళేశ్వరం కాలువ ద్వారా గోదావరి జలాలను తీసుకువచ్చి వచ్చే ఖరీఫ్ సీజన్ నాటికి రైతులకు సాగు నిరందించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు, జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య, మండల కార్యదర్శి సిర్పంగి స్వామిలు డిమాండ్ చేశారు. సోమవారం పునాదిగాని కాల్వ పనులనును వెంటనే ప్రారంభించి పూర్తి చేసి కాళేశ్వరం కాలువ ద్వారా గోదావరి జలాలను బునాది గాని కాలువలోకి వచ్చే ఖరీఫ్ సీజన్ నాటికి మళ్లించాలని, ప్రస్తుతం మండల వ్యాప్తంగా ఎండిపోయిన 1000 ఎకరాల పంట పొలాలకు చెందిన రైతులకు ఎకరానికి రూ.30 వేలు పరిహారాన్ని అందించాలని డిమాండ్ చేస్తూ తుర్కపల్లి గ్రామంలో బైక్ యాత్ర ప్రారంభించి మొగిలిపాక, కేర్చిపల్లి, పులిగిల్ల సుంకిశాల మీదుగా తహసిల్దార్ కార్యాలయం వరకు చేరుకొని అనంతరం తహసిల్దార్ కార్యాలయం ముట్టడించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు మెరుగు వెంకటేశం, కందడి సత్తిరెడ్డి, వాకిటి వెంకటరెడ్డి, రైతు సంఘం మండల అధ్యక్షులు మొగిలిపాక గోపాల్, సిపిఎం మండల కమిటీ సభ్యులు చీర్క శ్రీశైలంరెడ్డి పాల్గొన్నారు.

# ఆడపడుచులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండ

**ప్రజాపక్షం/మునుగోడు:** ప్రతి ఆడపడుచులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మండలంలోని వివిధ గ్రామాల లబ్ధిదారులకు మంజూరైన 86 కళ్యాణ లక్ష్మి చెక్కులను సోమవారం మండల కేంద్రంలో రైతు వేదికలో లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెడుతూ పేద ప్రజలకు అండగా ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నరేందర్,మాజీ ఎంపీపీ కర్నాటి స్వామి యాదవ్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమనపల్లి సైదులు,దోటి నారాయణ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాల్వాయి చెన్న రెడ్డి,మాజీ సర్పంచులు మిరియాల



వెంకన్న,మాధగోని రాజేష్ గౌడ్, తాటికొండ సైదులు, గోపగోని పాపయ్య ,నడింపల్లి యాదగిరి, పాల్వాయి జితేందర్ రెడ్డి,ఆరేళ్ల సైదులు, సాగర్ల లింగస్వామి, పందుల భాస్కర్, జిట్టగోని యాదయ్యలు తదితరులు పాల్గొన్నారు.

# సిసిరోడ్ల నిర్మాణం పనులకు శంకుస్థాపన

**ప్రజాపక్షం/ నార్కట్ పల్లి (కట్టంగూర్):** కట్టంగూర్ మండలంలోని పామనగుండ్ల గ్రామంలో రూ.5లక్షల వ్యయంతో సీసీ రోడ్ నిర్మాణం పనులకు నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం శంకు స్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం పెద్ద పీట వేసిందని, ప్రజలకు అన్నివిధాలా మౌలిక వసతుల రూపాకల్పనకు కృషి చేస్తానని హామీయిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఈపిఆర్ జ్ఞాన ప్రకాశరావ్,గ్రామ ప్రత్యేక అధికారి చలపతి, గ్రామ కార్యదర్శి టి. జయసుధ , మాజీ జడ్పీటీసీ, మాజీ సర్పంచ్ కె. యాదగిరి యాదగిరి,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## దరఖాస్తుల ఆహ్వానం

**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్:** జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో మే 1 నుండి 31వ తేదీ వరకు నిర్వహించనున్న వేసవి శిక్షణ శిబిరాలు నిర్వహించేందుకు ఔత్సాహికులైన వ్యాయామ ఉపాధ్యాయులు, సీనియర్ క్రీడాకారులు దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా యువజన, క్రీడల అధికారి జి రాంచందర్ రావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 14 సంవత్సరాల వయస్సు కలిగిన బాల బాలికలకు ప్రాముఖ్యత కలగిన కబడ్డీ, ఖోఖో, అథ్లెటిక్స్, వాలీబాల్, చెస్ తో పాటు ఇతర పది క్రీడల్లో శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో శిబిరాలు ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. విద్యార్థులకు శిక్షణ ఇచ్చి వీరికి గౌరవ వేతనం రూ. 4వేలు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఏప్రిల్ 2తేదీలోపు జిల్లా యువజన, క్రీడల కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఇతర వివరాలకు 9000491112ను సంప్రదించాలని కోరారు.

## ప్రభుత్వం ఆదుకోవాలి



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి** : ఎస్సీ వర్గీకరణ పోరులో అమరులైన కుటుంబాలను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని మండల ఎమ్మార్పీఎస్ నాయకులు పెద్దల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మున్సిపాలిటీ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఎంఆర్పిఎస్ మండల, టౌన్ కమిటీ ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ సాధించిన మందకృష్ణ మాదిగ ఫ్లెక్సీ చిత్రపటానికి సోమవారం పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు బహుజన ప్రజాశక్తి రాష్ట్ర కన్వీనర్ నల్ల లక్ష్మణ్, టౌన్ అధ్యక్షులు పెద్దల శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ పెద్దల చక్రపాణి, పాన్ కుంట్ల బసవయ్య, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఏకరి నర్సింగరావు, శాపాక బిక్షపతి కుక్కస్వామి, కుక్క కుమార, వడ్డేపల్లి యాదగిరి, ఎడ్ల లింగస్వామి పాల్గొన్నారు.

## ల్యాబ్ టెక్నీషియన్‌కు ఉత్తమ అవార్డు



**ప్రజాపక్షం/నందికొండ:** అంతర్జాతీయ టీబీ నివారణ దినోత్సవం సందర్భంగా నల్లగొండ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నాగార్జునసాగర్ లోని కమల నెహ్రూ ఏరియా ఆసుపత్రిలో ఇంటిగ్రేటెడ్ కౌన్సిలింగ్ టెస్టింగ్ సెంటర్‌లో ల్యాబ్ టెక్నీషియన్ గా పనిచేస్తున్న మంగళగిరి అంజయ్య ఉత్తమ ఉద్యోగ అవార్డు అందుకున్నారు. అంతర్జాతీయ టీబీ నివారణ దినోత్సవం సందర్భంగా జిల్లా కేందర్ంలోని వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పుట్ల శ్రీనివాస్, జిల్లా టీబీ నివారణ అధికారి కళ్యాణ్ చక్రవర్తి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ కృష్ణకుమారి చేతుల మీదుగా ఉత్తమ ఉద్యోగ సేవ అవార్డును అందుకున్నారు. అంజయ్యకు ఈ అవార్డు వచ్చిన సందర్భంగా కమల నెహ్రూ ఏరియా ఆసుపత్రి సుపరిండెంట్ డాక్టర్ హరికృష్ణ, వైద్య బృందం అభినందించారు.

## డా. ఉషారాణికి అవార్డు అందజేత

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం జిల్లా వైద్య ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో దేవరకొండ డివిజన్ పరిధిలో కొండమల్లేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని డా. ఉషారాణి ఉత్తమ వైద్యురాలి ప్రతిభ అవార్డు డిఎంహెచ్‌వో పుట్ల శ్రీనివాస్ చేతుల మీదుగా అందుకున్నట్లు తెలిపారు. అవార్డు అందుకున్న డా. ఉషారాణిని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది లక్ష్మయ్య, హరీష్, రాణి, సుగుణాభాయి అభినందించారు.





## తుమ్మలపల్లి రామలింగేశ్వర స్వామిని దర్శించుకున్న నర్సిరెడ్డి

**ప్రజాపక్షం/చండూరు** : మండలంలోని తుమ్మలపల్లి గ్రామంలో ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రం శ్రీ రామలింగేశ్వ స్వామి దేవాలయంలో సోమవారం ప్రముఖ ప్రజా గాయకుడు నల్లగొండ గద్దర్ కాసాల నర్సిరెడ్డి లక్ష్మీ దంపతులు స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి అభిషేకం నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నర్సిరెడ్డి దంపతులను కాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కార్యనిర్వాహణ అధికారి అంబటి నాగిరెడ్డి,ఆలయ చైర్మన్ గుండ్రెడ్డి రమ్యా రామలింగారెడ్డి, ధర్మకర్తల మండలి సభ్యులు బోయపల్లి రాములు గౌడ్, కురుపాటి వెంకటమ్మ, జిల్లా నర్సింహ్మా, కారువంగ నర్సింహ్మా శర్మ, ఆలయ అర్చకులు గిరి ప్రసాద్ శర్మ పాల్గొన్నారు.

## ఐసిఐసిఐ వ్యక్తిగత బీమా సద్వినియోగం



**ప్రజాపక్షం/గుండాల;** మన గ్రోమోర్ సెంటర్ ఆధ్వర్యంలో ఐసిఐసిఐ బ్యాంక్ ఒప్పందంతో రైతులను ఉద్దేశించి తీసుకువచ్చిన వ్యక్తిగత ప్రమాద భీమా పథకను సద్వినియోగం చేసుకోవాలని కోరుతూ సోమవారం గుండాల మండల పరిధిలోని బ్రహ్మణపల్లి గ్రామంలో మన గ్రోమోర్ ఆధ్వర్యంలో సమ్మర్ కూల్ క్యాంప్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కార్మికులకు కూల్ డ్రింక్స్ అందించి వారికి మన గ్రోమోర్ ఆధ్వర్యంలో ఐసిఐసిఐ 100 రూపాయల ప్రమాద బీమా యొక్క ప్రయోజనాలను ఏరియా మార్కెటింగ్ మేనేజర్ జానకయ్య కార్మికులకు వివరించారు. ఈకార్యక్రమంలో గుండాల మన గ్రోమోర్ మేనేజర్ మధు కుమార్, బ్రహ్మణపల్లి ఫీల్డ్ అసిస్టెంట్ ఐలయ్య, మన గ్రోమోర్ సిబ్బంది వేణు, రాకేష్ పాల్గొన్నారు.

## నిత్యావసర సరుకులు పంపిణీ

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్** : పవిత్రమైన రంజాన్ మాసంలో నిరుపేదలను ఆదుకోవడం సంతోషంగా ఉందని అల్లాఉద్దీన్ తెలిపారు. పట్టణంలోని 7వ వార్డులో నిరుపేదలైన పేద ముస్లింలకు పవిత్ర రంజాన్ మాసంలో నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరముల నుంచి రంజాన్ మాసంలో పేద 100 ముస్లిం కుటుంబాలకు బియ్యం, నిత్య అవసర సరుకులను పంపిణీ చేయడం జరుగుతుందని వారికి తాను ఎల్లప్పుడూ సహకారాలు అందిస్తానన్నారు.ఈ కార్యక్రమంలో మురళి, నరేష్, అజహారుదీన్ పాల్గొన్నారు.



# క్షయ రహిత సమాజమే ధ్యేయంగా కృషి

**ప్రజాపక్షం/తుంగతుర్తి:** క్షయ రహిత సమాజమే ధ్యేయంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని డాక్టర్ లింగ మూర్తి అన్నారు. సోమవారం ప్రపంచ క్షయ నిర్మూలన దినోత్సవం సందర్భంగా మండలంలోని రావుల పల్లి ఆరోగ్య కేంద్రంలో క్షయ వ్యాధిపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిబి వ్యాధి తుంపర్లు, గాలి ద్వారా ఒకరి నుండి మరొకరికి వ్యాప్తి చెందే వ్యాధి అన్నారు. దీని లక్షణాలను సకాలంలో గుర్తించి నివారణ చర్యలు చేపట్టవచ్చని అన్నారు. ప్రభుత్వం క్షయ వ్యాధి నిర్మూలన కోసం పెద్ద ఎత్తున నిధులను ఖర్చు చేస్తుందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో నివారణ మందులు అందుబాటులో ఉన్నాయన్నారు. వారం రోజుల పాటు ఎడతెరపి లేకుండా తేమదతో పాటు దగ్గు, సాయంత్రం వేళ జ్వరం, బరువు కోల్పోవడం, ఆయాసం, ఛాతిలో



మంట వీటిలో ఏ ఒకటి రెండు ఉన్న పరీలు నిర్వహించుకోని మందులు వాడాలన్నారు. దీనికితోడు పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. 2030 సంవత్సరం నాటికి టిబి పూర్తి నిర్మూలన కావాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. ఆరోగ్య విస్తరణ అధికారి కె రవికుమార్, సూపర్‌వైజర్ రసూల్ బీ, ఎంఎల్‌హెచ్‌పిలు, ఆరోగ్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## సాగర్ ఏరియా ఆస్పత్రిని సందర్శించిన కాయకల్ప బృందం



**ప్రజాపక్షం/నందికొండ:** నందికొండ మున్సిపాలిటీలోని కమల నెహ్రూ ఏరియా ఆసుపత్రిని సోమవారం కాయకల్ప బృందం కొల్లాపూర్ ఏరియా ఆసుపత్రి డాక్టర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో సందర్శించి పరిశీలించింది. తెలంగాణ లోని వైద్య విధాన పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లా ఏరియా ఆసుపత్రులను ఈ బృందం ప్రతిఏటా సందర్శించి ఆసుపత్రికి సంబంధించి స్వచ్ఛత, సదుపాయాలు, బయో మెడికల్ వేస్టేజ్, ఇన్ఫెక్షన్ కంట్రోల్, పారిశుధ్య రికార్డుల నిర్వహణ, సిబ్బంది పని తీరు, ప్రసవాల సంఖ్య, ఆసుపత్రికి వచ్చే రోగుల సంఖ్య, ఆసుపత్రిలో జరుగుతున్న అభివృద్ధి, ఆసుపత్రి నిర్వహణ పరిశీలించి నివేదికను ఉన్నత స్థాయి అధికారులకు అందిస్తుంది . ఉత్తమమైన, నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ వైద్య సేవలు అందిస్తున్న ఆసుపత్రులను ఎన్నిక చేసి ప్రోత్సాహక అవార్డులను అందజేస్తారు. రాష్ట్రం నుండి ఎన్నికైన తర్వాత జాతీయ స్థాయిలో ఎన్నికకు పంపి అక్కడ ఉత్తమ ఫలితాల ఆధారంగా ప్రథమ బహుమతి ఇవ్వడం జరుగుతుంది వీరితో పాటు స్థానిక కమల నెహ్రూ ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ హరికృష్ణ, ఇతర వైద్య బృందం,నర్సింగ్ సిబ్బంది ఉన్నారు.

## తాటికోల్ గ్రామంలో సాండ్ ట్యాక్స్‌ని నిలిపివేయాలని కలెక్టర్‌కు వినతి

**ప్రజాపక్షం/దేవరకొండ** : తాటికోల్ గ్రామంలో సాండ్‌ట్యాక్స్‌ని నిలిపివేయాలని గ్రామ పెద్దల సమక్షంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణిలో వినతిపత్రం అందజేశారు. వినతి పత్రం పరిశీలించి టిఎస్ఎండిసి నల్గొండ ఏడి జాకోబ్ వెంటనే స్పందించి సాండ్‌ట్యాక్స్‌ని నిలిపివేయాలని ఉత్తర్వులు జారిచేశారు. ఈ సందర్భంగా ఏడి జాకోబ్ మాట్లాడుతూ అక్రమ ఇసుకను కాపాడే బాధ్యత గ్రామ ప్రజలదే అని అన్నారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ తాటికోల్ గ్రామ సహజవనరు అయిన ఇసుకను ప్రభుత్వం వారు సాండ్ ట్యాక్స్‌కు అనుమతి ఇవ్వడం జరిగిందని ఇట్టి ఇసుకను తీయడం వల్ల భూగర్భజలాలు తగ్గి త్రాగునీరు, సాగునీటి కొరత ఏర్పడుతుందని, గ్రామంలో సుమారుఏడు వేల జనాభా ఉందని, ఈ జనాభాలో దాదాపు 1000 మంది వాగులో ఉన్న బోర్ వాటర్ ద్వారా 500 ఏకరాలు సాగుచేస్తూ జీవనం సాగిస్తున్నారని అన్నారు. వాగులో ఉన్న ఎనిమిది బోర్ల ద్వారా గ్రామ ప్రజలు త్రాగడానికి, ఇతర అవసరాలకు నీటిని వాడుకుంటున్నారని, సాండ్ ట్యాక్స్ ఆన్‌లైన్ చేయడం ద్వారా



తాగునీటికి కొరత ఏర్పడుతుందని తెలిపారు. గ్రామస్తులకు, గ్రామ పంచాయతీకి ఎలాంటి సమాచారం లేకుండా గ్రామ కార్యదర్శి ప్రభుత్వానికి తప్పుడు సమాచారం ఇవ్వడం జరిగిందని, ఇసుక ఆన్‌లైన్ కావడం వలన భూగర్భ జలాలు అడుగంటి, తాగు, సాగు నీటి సమస్య ఎర్పడి కరువు పరిస్థితులు ఏర్పడతాయని తక్షణమే సాండ్ ట్యాక్స్‌ను రద్దు చేయాలని కోరారు. వినతి అందించిన వారిలో మాజీ సర్పంచ్ మారుపాకుల నారయ్య, బొడ్డు లక్ష్మయ్య, రేణుగౌడ్, గోపాల్‌గౌడ్, సైదులు, కనకచారి, బాలరాజ్, అశోక్, సురేష్, మధు, ఆంజనేయులు, ముత్యాలు, ధన్‌రాజ్, అంజి, రాకేష్, శంకర్ ఉన్నారు.

## అమ్మవారి అనుగ్రహం పొందాలి

**ప్రజాపక్షం/చింతపల్లి** : ముత్యాలమ్మ తల్లి అశీస్సులతో వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంటలు పండి అందరూ సుఖసంతోషాలతో ఉండాలని బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షుడు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. మండల పరిధిలోని కుర్మేడు గ్రామంలో ముత్యాల మ్మతల్లి బ్రహ్మోత్సవాలు సోమవారం కన్నులపండువగా జరిగాయి. ఈ కార్యక్రమానికి రవీంద్రకుమార్ హాజరయి అమ్మవారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. దైవచింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని, ప్రతి ఒక్కరూ దైవభక్తిని కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర



నాయకులు కంకణాల వెంకటరెడ్డి, మండల అధ్యక్షుడు దొంతం చంద్రశేఖర్‌రెడ్డి, నాయకులు ఉజ్జిని విద్యాసాగర్‌రావు, వింజమూరి రవి, కుంభం శ్వేత శ్రీశైలం, అండెకార్ అశోక్, రాజవర్ధన్‌రెడ్డి, విజయ్‌ప్రసాద్, పులిరాజు, శ్రీశైలం, నర్సింహ్మ, శ్రీనుయాదవ్, మురళీ, రవి, శివ, వెంకటేష్ సందీప్, సమీర్ తదితరులు పాల్గొన్నారు.



## వైద్య సేవలు సద్వినియోగం

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** ఉచిత వైద్య సేవలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కొండమల్లేపల్లి మాజీ ఎంపిపి దూదిపాల రేఖ శ్రీధర్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో ఆశ్రయం హ్యాండ్ ఆఫ్ హోప్ సహకారంతో మిరాకిల్ వర్కర్స్ పాస్టర్ ఫెలోషిప్ ప్రెసిడెంట్ డా. కోనేరు ప్రభుప్రసాద్ మండల ప్రజలకు ఉచిత వైద్య శిబిరంను నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో మాజీ ఎంపిపి దూదిపాల రేఖ శ్రీధర్‌రెడ్డిలు పాల్గొని వైద్య సేవలను పరిశీలించి, ప్రజలకు వివిధ రకాల ఉచిత వైద్య సేవలను అందిస్తున్నందుకు డా. కోనేరు ప్రభుప్రసాద్‌ను అభినందించారు. మొత్తం 550 మందికి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు, కళ్లజోడులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు, మాజీ ఉప సర్పంచ్‌లు గంధం సురేష్, మంగ్యానాయక్, ఏకుల సురేష్, అంకూరి శివ, పాస్టర్లు ఎలిషా, యాదిద్య, సాలేము, రాజు, జకరయ్య, మార్క్, దయాపతి, మధు, యాదయ్య, వైద్య బృందం పాల్గొన్నారు.

## జిల్లాలో మాదకద్రవ్యాలు, కల్తీని నివారించాలని డిసిపికి వినతి




**ప్రజాపక్షం/తుర్కపల్లి** : జిల్లా నూతనంగా డీసీపీగా పదవీ బాధ్యతలు స్వీకరించిన అక్షాన్స్ యాదవ్‌ను లంబాడి హక్కుల పోరాట సమితి నాయకులు సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలోని అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం చేయాలని, మాదకద్రవ్యాలు, కల్తీని నివారించాలని, మోడల్ స్కూళ్ల వద్ద సాయంత్రం వేళలో పెట్రోలింగ్ నిర్వహించాలని కోరారు. పోలీస్ స్టేషన్‌లో ప్రజలకు సత్వర న్యాయం జరిగే విధంగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు భూక్య సంతోష్ నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ శేఖర్ నాయక్, గిరిజన విద్యార్థి సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అరుణ్ నాయక్, సముందర్ నాయక్, శ్రీను నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినులకు బహుమతులు

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** ప్రపంచ క్షయ వ్యాధిని పురస్కరించుకొని జిల్లా టిబి కంట్రోల్ సొసైటీ,రివర్ నిమ్స్ హాస్పిటల్ నల్లగొండ వారు సంయుక్తంగా నిర్వహించిన క్షయ నివారణ అవగాహన కార్యక్రమంలో భాగంగా జిల్లా స్థాయి ముగ్గుల పోటీలు 21న జిల్లా టిబి కంట్రోల్ సొసైటీ, గవర్నమెంట్ హాస్పిటల్ యందు నిర్వహించారు. ఈ ముగ్గుల పోటీలో వివిధ కళాశాలకు చెందిన విద్యార్థినులు పాల్గొన్నారు. ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాల నల్లగొండ ద్వితీయ సంవత్సరం బిజెడ్‌సి విద్యార్థినులు రమ్యశ్రీ, లావణ్య, సంధ్య తృతీయ బహుమతిని పొందారు. ఈసందర్భంగా విద్యార్థినులను కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫసర్ కె. శ్రీనివాస్ రాజ్ అభినందించారు. విద్యార్థినులను కళాశాల జంతుశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ సీహెచ్. సమత,అధ్యాపకులు డాక్టర్ కె.వనజ,మోదాల మల్లేష్, చిట్టోజు సంతోష్ కుమార్, మిస్కిన్, ముని వైష్ణవి మార్గదర్శనం చేశారు.



# భగత్‌సింగ్ జీవితం యువతకు ఆదర్శం




**ప్రజాపక్షం/చింతపల్లి** : దేశ దాస్యస్పంకలాలను తెంచి, స్వాతంత్ర్య సంగ్రామంలో దూకి చిరునవ్వుతో ఉరికొయ్యలను ముద్దాడిన విప్లవ యోధులు భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల జీవితం నేటి తరానికి ఆదర్శప్రాయమని మునుగోడు మాజీ ఎంఎల్‌ఏ ఉజ్జిని యాదగిరిరావు అన్నారు. మండల పరిధిలోని కుర్మపల్లి గ్రామంలో జరిగిన భగత్‌సింగ్ వర్ధంతి కార్యక్రమానికి మాజీ ఎంఎల్‌ఏ యాదగిరిరావు, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందోజు రవీంద్రాచారి ముఖ్యతిథులుగా హాజరయి, భగత్‌సింగ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి పోలె వెంకటయ్య, సిపిఎం మండల కార్యదర్శి రాములు, ప్రజానాట్యమండలి నాయకులు గణేష్, రాంబ్రహ్మం, నర్సింహ్మా, సత్తయ్య, శంకర్, వేణుగోపాల్‌చారి, నారయ్య, యాదయ్య, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/అడ్డగూడూరు** : భగత్ సింగ్‌కు భారత రత్న ప్రకటించాలని ఏఐఎస్‌ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పుల శాంతి కుమార్ అన్నారు. ఆదివారం రాత్రి అడ్డగూడూరు మండలం మానాయికుంట గ్రామంలో మెయిన్ రోడ్డు నుండి సిపిఐ జెండా దిమ్మె



వరకు కాగడాలతో ప్రదర్శన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి యువజన నాయకులు చిప్పల పల్లి వంశీకుమార్, చెరుకు శివరాజ్ శ్రీనివాస్, ఉప్పుల వంశీ చిప్పలపల్లి బన్నీ ముఖేష్ మహేష్, సాయి వేణు తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం** : భగత్ సింగ్ ఆశయాలను కొనసాగించాలని నేతాజీ యువజన సమాఖ్య వ్యవస్థాపక సభ్యులు రుద్ర రాములు, దేశిడి



నరేందర్ రెడ్డి మాట్లాడుతూ భగత్ సింగ్ నేటి తరానికి తరగని స్ఫూర్తిఅని సూచించారు. గ్రామ యువకులు నేతాజీ యువజన సమాఖ్య ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో నేతాజీ యువజన సమాఖ్య కన్వీనర్ పందుల కార్తీక్ గౌడ్, కో కన్వీనర్లు గంగాపురం సాయి గౌడ్, మొగుదాల ప్రదీప్ గౌడ్, చిలువేరు కుమార స్వామి చిలువేరు మల్లికార్జున్, సభ్యులు చిలువేరు సురేష్, చిలివేరు సంజీవ, నరేందర్, శేఖర్ వివిధ పార్టీలకు చెందిన నాయకులు ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షుడు కే శ్రీనివాస్, బచ్చనగోని గాలయ్య, దుబ్బాక భాస్కర్, చిలువేరు అంజయ్య, ఉప్పల లింగ స్వామి,కొనెడ్డి నరసింహ, కలకొండ సంజీవ, కొండూరి విప్లవ్, శనగల నరేష్ పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/మునగాల:** దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలు అల్పించిన కామ్రేడ్ భగత్ సింగ్ విద్యార్థి, యువతకు స్ఫూర్తి అని ఎఐఎస్ఎఫ్ మాజీ జిల్లా కార్యదర్శి సిహెచ్ సీతారాం అన్నారు. సోమవారం మండల కేంద్రంలో భగత్ సింగ్ 94వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా సహాయ కార్యదర్శి శివ, మండల అధ్యక్షులు ఎండి మస్తాన్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.





## టైక్వాండో క్రీడాకారులకు సర్టిఫికెట్లు పంపిణీ

**ప్రజాపక్షం/ నల్లగొండ టౌన్:** టైక్వాండో క్రీడాకారులు బ్లాక్ బెల్ట్ లను సాధించి బ్లాక్ బెల్ట్ అర్హత సర్టిఫికెట్లని పొందడం అభినందనీయమని జిల్లా ఎస్‌పి శరత్ చంద్ర పవర్ అన్నారు. సోమవారం పట్టణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా ఎస్‌పి ముఖ్య అతిథిగా హాజరై మెమొంటోలను అందజేసి మాట్లాడుతూ టైక్వాండో మాస్టర్ చింత అనిల్ కుమార్ సన్ లైట్ టైక్వాండో అకాడమీ ని గత కొన్ని సంవత్సరాలుగా స్థాపించి ఎంతోమంది క్రీడాకారులను టైక్వాం డోలో జిల్లా,రాష్ట్ర జాతీయస్థాయిలో క్రీడాకారులను అద్భుతంగా తయారు చేస్తున్నారని తెలిపారు.కొన్ని సంవత్సరాలుగా అనిల్ కుమార్ మాస్టర్ వద్ద శిక్షణ పొందుతున్న విద్యార్థులు శివ రామాంజనేయం,పూర్ణ చందు,ఉమేష్ చంద్ర,దత్తు .సమరసింహారెడ్డిలుబ్లాక్ బెల్ట్ లను సాధించి బ్లాక్ బెల్ట్ సర్టిఫికెట్లు పొందడం అభినందనీయమన్నారు. మంచి విజయాలు సాధించి జిల్లాకి ఎంతో పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని కోరారు. అలాగే టైక్వాండో శిక్షకులు చింత అనిల్ కుమార్‌ని ప్రత్యేకంగా అభినందించారు.

## క్షయ రహిత జిల్లా కోసం కృషి



**ప్రజా పక్షం/ నల్లగొండ టౌన్:** క్షయ వ్యాధి యడల అవగాహన కల్పించుటలో ప్రతి ఒక్కరు పాల్గొనాలని ఈ వ్యాధిని భారతదేశము నుండి తరిమికొట్టి క్షయ రహిత జిల్లా కోసం అందరూ కలిసి కృషి చేయాలని జిల్లా క్షయనివారణ సొసైటీ, చైర్మన్ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి,ఆరోగ్యశాఖాధికారి డా పుట్ల శ్రీనివాస్ పిలుపునిచ్చారు.ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం పురస్కరించుకొని ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలోని టిఎన్‌జిఓ భవనంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎన్ వాణిశ్రీ,ప్రభుత్వ వైద్యకళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అరుణ కుమారి,డాక్టర్ దామర యాదయ్య, ఇండియన్ మెడికల్ అసోషియేషన్ అధ్యక్షుడు వేణుగోపాల్ రెడ్డి,డిప్యూటి జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ కేసా రవి,అరుంధతి, ప్రపంచ ఆరోగ్యసంస్థ ప్రతినిధి డాక్టర్లు బ్లెస్సీ ఎస్తర్, రవి ప్రసాద్, సుధ బుసిరెడ్డి పాల్గొన్నారు.

## మహిళలు స్వయం ఉపాధి దిశగా అడుగులు వేయాలి

**ప్రజాపక్షం/ జోగులాంబ గద్వాల ప్రతినిధిః** మహిళలు స్వయం ఉపాధి దిశగా అడుగులు వేయాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి గంటా కవితా దేవి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని మహిళా సమాఖ్య కార్యాలయంలో ఏర్పాటు చేసిన న్యాయ విజ్ఞాన సదస్సులో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి గంటా కవితా దేవి ముఖ్యఅతిథిగా పాల్గొని, సభలో మహిళలను ఉద్దేశించి మాట్లాడారు. మహిళలు స్వయం ఉపాధి దిశగా ఎదగాలని, ఉన్నత లక్ష్యాలను సాధించాలని, ఆర్థిక స్వావలంబన కలిగి ఉండాలని, పొదుపు సంఘాల మహిళలు ప్రభుత్వం అందించే అవకాశాలను పథకాలను సద్వినియోపరుచుకొని జీవితంలో ఆర్థికంగా ఎదగాలని అకాంక్షించారు. డి.ఆర్.డి.ఓ నర్సింగ రావు, జిల్లా మహిళా అధ్యక్షురాలు సంగీత పాల్గొన్నారు.



## 26న చండూరులో టియూడబ్ల్యూజె జిల్లా కార్యవర్గ సమావేశం

**ప్రజాపక్షం/నల్లగొండ :** తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ (ఐజేయు) నల్లగొండ జిల్లా విస్తృతస్థాయి కార్యవర్గ సమావేశం ఈనెల26న బుధవారం ఉదయం తొమ్మిది గంటలకు చండూరు మండల కేంద్రంలోని రాజశ్రీ బాంక్వెట్ హాల్ లోనిర్వహించడం జరుగుతుందని జిల్లా అధ్యక్షులు గార్లపాటి కృష్ణారెడ్డి తెలిపారు. సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎంఎల్‌సి నెల్లికంటి సత్యం, ఎంఎల్‌ఏ కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి, ప్రెస్ అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి,టియూడబ్ల్యూజె తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు విరహత్ అలీ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రాంనారాయణ,రాష్ట్ర కమిటీ సభ్యులు పి.ప్రభాకర్ రెడ్డి లు హాజరుకానున్నారు. ఇళ్లస్థలాల మంజూరు, అక్రిడేషన్ కార్డులు, హెల్త్ కార్డులు, జర్నలిస్టులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై సమావేశంలో సమగ్రంగా చర్చించి భవిష్యత్ కార్యక్రమాన్ని దిశా నిర్దేశం, ఇతర సమస్యలపై సమావేశంలో చర్చిస్తారని తెలిపారు.

## పాండునాయక్ మృతి బాధాకరం

**ప్రజాపక్షం/దేవరకొండ;** దేవరకొండ మండలం గన్యానాయక్ తండా గ్రామంలోని సీతారాంతండాకు చెందన నేనావత్ పాండునాయక్ మృతి బాధాకరం అని బిఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు నేనావత్ కిషన్ నాయక్ అన్నారు. సోమవారం పాండునాయక్ పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబానికి రూ. 20వేల ఆర్థిక సాయంగా అందజేశారు. అనంతరం పాండునాయక్ అంతిమ యాత్రలో పాల్గొని పాడె మోసారు. ఆయన వెంట పలువురు నాయకులు ఉన్నారు.




## వంటసామాగ్రి అందజేత



**ప్రజాపక్షం/తుర్కపల్లి** : ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సహకారంతో తుర్కపల్లి మండలంలోని ఇబ్రాహీంపూర్ గ్రామ మండల పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనానికి అవసరమయ్యే నూతన వంట సామగ్రినీ అందచేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వల్లపు లక్ష్మణ్, ఉపాధ్యాయులు ప్రవీణ్, తిరుపతి రెడ్డి, శ్రీవిద్య, పాఠశాల చైర్మన్ నాగాయపల్లి మంగ, గోపి, వంటశాల నిర్వాహకులు రుద్ర లక్ష్మి కిష్టయ్య, కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షులు నాగయపల్లి శివారాములు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా వినతులను సత్వరమే పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ సంతోష్



ప్రజాపక్షం/ జోగులాంబ గద్వాల ప్రతినిధిః ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించేందుకు అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. వివిధ సమస్యల పరిష్కారం కోసం జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజలు సమర్పించిన దరఖాస్తులను జిల్లా అదనపు కలెక్టర్లు లక్ష్మి నారాయణ, నర్సింగ రావు లతో కలిసి జిల్లా కలెక్టర్ ఆర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజలు అందజేసిన ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి అర్హతల మేరకు వెంటనే పరిష్కరించే దిశగా కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల ప్రజల నుంచి మొత్తం 38 ఆర్జీలు వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ శ్రీనివాస రావు పాల్గొన్నారు.

## ప్రజలకు పోలీసులు జవాబుదారీగా పనిచేయాలి

### జిల్లా ఎస్పీ శ్రీనివాస్ రావు

**ప్రజాపక్షం/ జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధిః** ప్రజలకు పోలీస్ అధికారులు, సిబ్బంది జవాబుదారీగా ఉంటూ బాధ్యతా తో పనిచేయాలని జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు పోలీస్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ మండలాల నుంచి వచ్చిన 10 మంది ఆర్జీదారుల నుండి డి. ఎస్పి మోగిలయ్య, గద్వాల్, అలంపూర్ , శాంతినగర్ సర్కిల్ అధికారుల సమక్షంలో ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులతో పోలీస్ స్టేషన్ ఎస్సైలతో ఫోన్ లో మాట్లాడి, సమస్యల పూర్తి వివరాలను సమర్పించాలని, ప్రతి కేసుపై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ ప్రజలు సమస్యలతో పోలీసు స్టేషన్ వచ్చినప్పుడు తక్షణమే స్పందించి, జవాబుదారీగా ఉంటూ న్యాయం జరిగేలా చేసినప్పుడే పోలీసుల పై నమ్మకం కలుగుతుందన్నారు. బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

# రబీ ధాన్యం సేకరణకు సన్నాహక సమావేశం

## అదనపు కలెక్టర్ జి.వీరారెడ్డి



**ప్రజాపక్షం/యాదాద్రి :** యాదాద్రి భువనగిరి జిల్లాలో రబీ 2024/25 (యాసంగి) ధాన్యం సేకరణకు సంబంధించి సంబంధిత అధికారుల సన్నాహక సమావేశం సోమవారం జిల్లా అదనపు కలెక్టర్ జి.వీరారెడ్డి అధ్యక్షతన సురేంద్రపురిలోని వాసవి సత్రము సమావేశ మందిరంలో జరిగింది. ఈ సమావేశంలో ధాన్యము సేకరణలో ప్రాతినిధ్యం వహిస్తున్న సంబంధిత విభాగాల అధికారులు, జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి, జిల్లా సహకార అధికారి శ్రీధర్, జిల్లా మార్కెటింగ్ అధికారి సబిత, జిల్లా పౌరసరఫరాల అధికారి వనజాత, తూనికలు మరియు కొలతల, పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ డి.హరికృష్ణ హాజరయ్యారు. వీరితో పాటు ఐకేపీ సిసీలు, ప్యాక్స్ సీఈఓలు, సూపర్వైజరీ అధికారులు పాల్గొన్నారు. రానున్న యాసంగి సీజన్లో ధాన్యం దిగుబడి ఎక్కువగా ఉన్నందున దానికి సంబంధించిన ఏర్పాట్ల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. జిల్లాలో సుమారు 275000 ఎకరాల వరిపంట సాగు చేసినందున సుమారుగా 7.00 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి వస్తుందని, కొనుగోలు కేంద్రాలకు 4,50,000 టన్నుల ధాన్యం రానున్నదని అంచనా వేశారు. అన్ని ప్రభుత్వ శాఖల అధికారుల మధ్య పూర్తి సమన్వయంతో కొనుగోళ్ల ప్రక్రియ విజయవంతంగా పూర్తి చేయాలని కోరారు. నిర్వాహకులు ఏప్రిల్ మొదటి వారం నుండి, ధాన్యం వచ్చిన ప్రాంతాలలో స్థానిక ప్రజా ప్రతినిధులను ఆహ్వానించి వారి సమక్షంలో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని సూచన చేశారు. పంట పొలాల వద్ద దశలవారీగా నియంత్రణకు గాను అధికార యంత్రాంగం చర్యలను మొదలుపెట్టింది. వరి పంటను అపరిపక్వంగా కోయడం ద్వారా, తాలు శాతం ఎక్కువగా వస్తుందని పచ్చి పంటను కోయడం నేరంగా పరిగణించబడుతుందని, దాని కొరకు హార్వెస్టర్ యజమానులు తగు చర్యలు తీసుకొని కేవలం పూర్తిగా ఎండిన పంటను మాత్రమే కోతలు చేపట్టాలని తెలిపారు. క్షేత్రస్థాయిలో ఏఈవోలు, ఏవోలు వరి కోతలను నియంత్రించాలని కోరారు. రైతులు తాము పండించిన ధాన్యాన్ని, తూర్పారబట్టి, ఆరబెట్టి తగిన తేమ శాతం వచ్చాక, ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలకు తీసుకు రావాలని తెలిపారు. అదే విధంగా అకాల వర్షాలను దృష్టిలో ఉంచుకొని కొనుగోలు కేంద్రాలలో తగినన్ని టార్పాలిన్లు ఏర్పాటు చేయాలని మార్కెటింగ్ శాఖ వారికి సూచించారు. ప్రతి కేంద్రంలో సరిపడు తేమ యంత్రాలు, ప్యాడి క్లీనర్ లు అందజేయాలని కోరారు. అదేవిధంగా జిల్లాకు అయిదు ఆటోమేటెడ్ ప్యాడీ క్లీనర్ లు కేటాయించినందున వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇప్పటికే గోనె సంచులు మిల్ పాయింట్ నుండి రవాణా అవుతున్నందున వాటిని సరియగు ప్రదేశంలో భద్ర పరచాలని తెలియజేశారు.



## వ్యక్తి ఖాతాలో నుండి లక్షా 72 వేలు స్వాహా..

### పోలీసులకు ఫిర్యాదు

**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** వ్యక్తి ఖాతాలో నుండి రూ.లక్షా 72 వేలు గుర్తు తెలియని వ్యక్తులు అపహరించడంతో బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ సంఘటన సోమవారం భువనగిరిలో వెలుగులోకి వచ్చింది. బాధితుడు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కృష్ణ జిల్లా గూడూరు మండలం, కప్పలదొడ్డి గ్రామానికి చెందిన గోసల శ్యామల్‌రావు, భువనగిరి పరిధిలోని రాయగిరిలో నివాసం ఉంటూ సూపర్వైజర్‌గా పనిచేస్తున్నాడు. ఈ నెల 15వ తేదిన అతను గూగుల్‌లో పార్ట్‌టైమ్ జాబ్ కోసం సర్చ్ చేయగా ఒక లింక్ ఓపెన్ చేశాడు. అతని వివరాలు అందులో నింపగా ఓ నెంబర్ నుండి అతనికి వీడియో కాల్ వచ్చింది. దాని తర్వాత వీడియో చూసి లైక్ కొట్టుమని మోసకారులు అతనిని నమ్మించారు. దీంతో అతను వాటిని నమ్మి, వాళ్లు చెప్పిన విధంగా వెబ్‌సైట్‌లో ముందుగా రూ.1000 ఫోన్‌పే చేశాడు. అతనికి తిరిగి రూ.1300 రావడంతో మరళా కొంత డబ్బును పంపించాడు. అలా రూ.15,000 వరకు పంపాడు. దీంతో అతనికి రూ.30,000 వచ్చాయి. ఈ నెల 18న రూ.40,000, 50,000, 30,000 ఇలా డబ్బులు అతని అకౌంట్ నుండి గుర్తు తెలియని వ్యక్తులు ఖాజేసినట్లు చెప్పాడు. తనకు డబ్బు తిరిగి రాకపోవడంతో 1930కు కాల్ చేసి ఫిర్యాదు చేసినట్లు పోలీసులు తెలిపారు. గుర్తు తెలియని వ్యక్తుల ఆచూకి తెలుసుకుని తన డబ్బులు తనకు ఇప్పించాలని కోరాడు.

## గీత కార్మిక సంఘం మహిళా విభాగం మండల అధ్యక్షులుగా బొడిగే శాంతమ్మ



**ప్రజాపక్షం/మోటకొండూరు :** సర్దార్ సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం మహిళా విభాగం మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా మండలంలోని ముత్తిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన బొడిగే శాంతమ్మ, పులి అలివేల నియామకం అయ్యారు. ఈ మేరకు జిల్లా అధ్యక్షురాలు పంజాల విజయ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి పచ్చిమట్ల మాధవి గౌడ్ వారికి నియామకం పత్రం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంధర్భంగా సర్దార్ సర్వాయి పాపన్న గీతా కార్మిక సంఘం మహిళా విభాగం మోటకొండూరు మండల అధ్యక్షురాలు బోడిగే శాంతమ్మ, మండల ప్రధాన కార్యదర్శి పులి అలివేల మాట్లాడుతూ ఎన్నికకు సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. మండలంలోని గౌడ మహిళల అభివృద్ధి కోసం పాటు పడుతూ వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తే వారిని చైతన్య పరుస్తామని తెలిపారు.

## వ్యవసాయ కూలీల ప్రాణాలు పోవడానికి కారణమైన నిందితులకు పదేళ్ల జైలుశిక్ష



**ప్రజాపక్షం/వలిగొండ :** వలిగొండ స్టేషన్ పరిధిలో డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా నిర్లక్ష్యంగా ట్రాక్టర్ నడిపి పదిహేను మంది వ్యవసాయ కార్మికుల ప్రాణాలు పోవడానికి కారణమైన నిందితులకు పదేళ్ళ కఠిన కారాగార శిక్ష మరియు జరిమానా విధిస్తూ నల్లగొండ జిల్లా కోర్టు తీర్పు వెలువరించింది. వివరాల ప్రకారం వలిగొండ పోలీస్ స్టేషన్ పరిధిలో సరైన డ్రైవింగ్ లైసెన్స్ లేకపోయినా పంటలను మరియు వ్యవసాయ సామాగ్రిని మాత్రమే తరలించడానికి ఉపయోగించవలసిన ట్రాక్టర్ను చట్టవిరుద్ధంగా వ్యవసాయ కార్మికులను తరలించడానికి ఉపయోగించడమే కాకుండా నిర్లక్ష్యంగా, అజాగ్రత్తగా ట్రాక్టర్ను నడపడం మూలంగా జరిగిన ప్రమాదంలో, మూసి నది కాలువ నీటిలో మునిగి 15 మంది కార్మికుల ప్రాణాలు పోవడమే కాక 17 మంది క్షతగాత్రులు కావడానికి కారణమైన సంఘటన నిందితులు A1) ఆలూరు వెంకటనారాయణ s/o వెంకటేశ్వరరావు, వయస్సు: 51 సంవత్సరాలు, కులం: చౌదరి, వృత్తి:అగ్రికల్చర్ R/o లక్ష్మీ పురం (V) సతనపల్లి (M) గుంటూరు జిల్లా A2) దూళిపాళ్ల నాగేశ్వరరావు, s/o వీరయ్య, వయస్సు: 41 సంవత్సరాలు, కులం: చౌదరి, వృత్తి:అగ్రికల్చర్, రవిపాళెం పెద్దనందిపాడు, (ఎం) గుంటూరు జిల్లా వాసులను నల్గొండలోని ఎస్సి,ఎస్టి కోర్టు దోషులుగా నిర్ధారించింది. వలిగొండ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన ఈ కేసులో నల్గొండలోని ఎస్సి,ఎస్టి కోర్టు న్యాయమూర్తి సోమవారం నిందితులను దోషులుగా నిర్ధారించారు. ఈ కేసులో నిందితులు A1 కు 10 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష మరియు జరిమానా రూ.5,000, A2 కు జరిమానా రూ.5,000 విధించారు. ఈ కేసులో అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఆర్.అఖిల వాదనలు వినిపించారు.

## తాజ్పూర్ గ్రామంలో ఇఫ్తార్ విందు



**ప్రజాపక్షం/భువనగిరిరూరల్ :** రంజాన్ పండుగ సందర్భంగా భువనగిరి మండలం తాజ్పూర్ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు, సామాజికవేత్త డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ తన సొంత నిధులతో సోమవారం ఇఫ్తార్ విందు భోజనం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తాజ్పూర్ ముస్లిం ప్రజలందరు శ్రీను జీవితంలో ఎదురయ్యే అడ్డంకులను అన్నింటిని దైర్యంగా ఎదుర్కొనే శక్తిని, వివేకాన్ని ఇవ్వాలని కోరుకున్నారు. ఎల్లప్పుడూ పేద ప్రజలకు అండగా నిలుస్తూ వారి సహాయం చేసే శక్తి మీకు ఇవ్వాలి అల్లాకు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం నాయకులు తదితరులు పాల్గొన్నారు.